

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

మహా నిర్లక్ష్యం

-సౌర విద్యుదుత్పత్తి ప్రాజెక్టు



సంపుటి : 14 | సంచిక : 140 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 20-05-2026 | పేజీలు : 12 | వెల : 03/-


# 200 కుటుంబాలు టీడీపీ గూటికి

## విజయనగరం నగర రాజకీయాల్లో ఊహించని రాజకీయ పరిణామం

విజయనగరం నగర రాజకీయాల్లో ఊహించని రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నింపుతూ.. నగరంలోని 4వ డివిజన్‌కు చెందిన సుమారు 200 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు అధికారికంగా టీడీపీ గూటికి చేరాయి. భారీ వలసలు స్థానిక రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీ మారిన నాయకులకు, కార్యకర్తలకు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. భారీ వలసలు స్థానిక రాజకీయ వర్గాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

### వైసీపీకి షాక్



# ఇరాన్‌పై దాడి వాయిదా

**ఇరాన్‌పై జరగాల్సిన సైనిక దాడిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గల్ఫ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు దౌత్య చర్చలకు మరికొంత సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.**

యుద్ధం మరింత విస్తరించకుండా చర్చలను కొనసాగించాలని ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులు కోరారని, దాంతో మంగళవారం జరగాల్సిన దాడిని వాయిదా వేసినట్టు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేసినట్టు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. 'ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేశాం. సంతృప్తికరమైన ఒప్పందం కుదరకపోతే, పూర్తి స్థాయి భారీ దాడికి అమెరికా సిద్ధంగా ఉంది. ఎప్పుడైనా దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని అమెరికా సైన్యాన్ని ఆదేశించా' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ నుంచి వచ్చిన కొత్త శాంతి ప్రతిపాదన, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కూడా దాడిని వాయిదా వేయాలనే నిర్ణయంలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా మీడియా పేర్కొంది.

# బోటూ మనదే వేటా మనదే



**చేపలు మంచి ప్రొటీన్ అని.. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు.**

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ.262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. 'మన జలాల్లోకి వేటకి వస్తే వెంటాడతాం. ఇతర రాష్ట్రాల బోట్లు వస్తే శాటిలైట్‌తో గుర్తిస్తాం' అని సీఎం వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ మీ సొంతం.. సముద్ర సంపద పెంచుకోవాలి.

# డిజిటల్ హెల్త్‌లో ఏపీ టాప్



6.17 కోట్ల మందికి అభా కార్డులు. రోగుల ఆరోగ్య వివరాలను డిజిటలీకరణ చేయడంలో ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం (ఎన్ఐసీ) వెల్లడించింది. విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీలో రాష్ట్ర ఆరోగ్యశాఖ, ఎన్ఐసీ ఆధ్వర్యంలో ఈ-హాస్పిటల్ విధానం, ఉపయోగాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రుల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఈ-ప్రిస్క్రిప్షన్, అభా ఐడీల అనుసంధానంలో ముందున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సీజే ఆంటోని మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 4003 ప్రభుత్వాస్పత్రులు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ కింద నెక్స్ట్‌జెన్ ఈ హాస్పిటల్‌కు అనుసంధానం అయ్యాయన్నారు. అభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఐడీల జారీ మొదలైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా 60.1 కోట్ల మంది రోగులు ఓపీ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఒక్క ఏపీలోనే 6.17 కోట్ల మంది అభా ఐడీ ద్వారా ఓపీ సేవలు పొందారన్నారు. జాతీయస్థాయిలో ఈ-ప్రిస్క్రిప్షన్ విధానం అమలులో ఏపీ ముందంలో ఉందన్నారు. ఏపీలో ఇప్పటి వరకూ 2.03 కోట్ల మందికి ఈ-ప్రిస్క్రిప్షన్ ద్వారా వైద్యులు మందులు అందించారని చెప్పారు.

# ఏపీ మోడల్‌కు కేంద్రం ఓకే

**కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 'ప్రజా పంపిణీ వ్యవస్థ' ద్వారా సరఫరా చేసే బియ్యంలో 10 శాతం నూకల విధానానికి కేంద్రం అంగీకారం తెలిపింది.**



ప్రజలకు అత్యంత నాణ్యమైన బియ్యం సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ విధానానికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి దేశవ్యాప్తంగా 10 శాతం నూకలు విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న 25 శాతం నూకల విధానానికి బదులుగా 10 శాతం నూకల విధానం అమలు చేయడం ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని తెలిపారు. బియ్యం పంపిణీ సక్రమంగా, సద్వినియోగం అయ్యేలా చూడటమే ప్రధాన లక్ష్యం. బయటకు వెళ్లే ప్రతి బియ్యం బస్తాను గుర్తించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# మహానాడులో 19 తీర్మానాలు



పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభ ప్రభావం రాష్ట్రంపైనా పడే అవకాశం ఉందని టీడీపీ భావిస్తోంది. ఏపీ నుంచి 15.. తెలంగాణ నుంచి 4 పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభ ప్రభావం రాష్ట్రంపైనా పడే అవకాశం ఉందని టీడీపీ భావిస్తోంది. దానిని ఎదుర్కొనేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తూనే ప్రజలనూ చైతన్యం చేయాలని, ఆ దిశగా మహానాడులో ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. మంగళవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశమైంది. యనమల రామకృష్ణుడు నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించింది. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో జరిగే 44వ మహానాడులో ఏపీ నుంచి సుమారు 15 తీర్మానాలు, తెలంగాణకు సంబంధించి 4 తీర్మానాలు ప్రవేశపెట్టాలని ప్రాథమికంగా నిశ్చయించారు. సంస్థాగత వ్యవహారాలతోపాటు సూపర్ సిక్స్ పథకాల అమలు, యువతకు ప్రోత్సాహం, రాష్ట్రానికి కేంద్రం మద్దతుపైన తీర్మానాలను ప్రవేశపెడతారు. వైసీపీ అభివృద్ధి నిరోధకంగా మారిందని, ఆ పార్టీ ధోరణిని ప్రజలకు సవివరంగా తెలియజెబుతూ మహానాడులో తీర్మానం చేయాలని టీడీపీ నేతలు నిర్ణయించారు.

# కర్త, కర్మ, క్రియ జోగి



జయవాడ ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లా ములకలచెరువులో 2019 నుంచి 2025 వరకు సాగిన నకిలీ మద్యం వ్యవహారంలో..నకిలీ మద్యం కేసులో ఖజానాకు రూ.9 కోట్ల వరకు గండి. విజయవాడ ఇబ్రహీంపట్నం, అన్నమయ్య జిల్లా ములకలచెరువులో 2019 నుంచి 2025 వరకు సాగిన నకిలీ మద్యం వ్యవహారంలో మాజీ మంత్రి జోగి రమేశ్ కర్త, కర్మ, క్రియగా వ్యవహరించారని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) స్పష్టంచేసింది. ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న అద్దేపల్లి జనార్దనరావు (ఏ1), ఆయన సోదరుడు జగన్మోహనరావు (ఏ2)ద్వారా నకిలీ కథను నడిపించాడని కోర్టుకునివేదించింది. నకిలీ మద్యం కేసులో దర్యాప్తు పూర్తి కావడంతో సిట్ తుది చార్జిషీటును నాలుగు రోజుల క్రితం దాఖలుచేసింది. దీనిని ఆరో అదనపు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సోమవారం పరిగణనలోకి తీసుకుంది. 175 పేజీల తుది చార్జిషీటులో నకిలీ మద్యం ఎలా తయారైంది, ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లింది.

## మే 28న కల్లూరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన (గురువారం) నిర్వహించనున్నట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరులోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో గురువారం ఉదయం 10:45 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. మండల ప్రజా పరిషత్ గౌరవ అధ్యక్షుల వారి నిర్ణయం మేరకు ఈ సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలి. ఈ సమావేశానికి పాణ్యం శాసనసభ్యురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి, నంద్యాల లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి, కర్నూలు పార్లమెంట్ సభ్యులు, స్థానిక శాసనమండలి సభ్యులు హాజరుకానున్నారు. వీరితో పాటు మండల పరిధిలోని జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, సింగల్ విండో సభ్యులు, మరియు పంచాయతీ కార్యదర్శులు అందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు. నివేదికలతో రావాలని ఆదేశం గత సమావేశంలో ప్రజాప్రతినిధులు, సభ్యులు లేవనెత్తిన వివిధ ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాధానాలు, నివేదికలతో హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష నిమిత్తం, అన్ని శాఖల అధికారులు తమ అభివృద్ధి నివేదికలను తెలుగులో కంప్యూటరైజ్డ్ చేసి, 25 కాపీలను (4 సైజులో) మే 25వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయానికి ఖచ్చితంగా సమర్పించవలసి ఉంటుందని ఎంపీడీఓ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## ఇంధన పొదుపుతోనే దేశాభివృద్ధి: రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించేలా పొదుపు చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. ఇందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక భారం తగ్గడమే లక్ష్యంగా ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ పిలుపునకు మద్దతుగా రాష్ట్ర మంత్రివర్యులు సైతం తమ పర్యటనల్లో కాన్వాయ్ వాహనాల సంఖ్యను తగ్గించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సోదరులందరూ ఈ ఇంధన పొదుపు మార్గాలను నిత్యజీవితంలో అలవర్చుకోవాలని ఆమె కోరారు. అనవసరపు ఇంధన వినియోగాన్ని తగ్గించి, విద్యుత్ వాహనాల వైపు మొగ్గు చూపడం ద్వారా రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమ్మరి పార్వతమ్మ ఆకాంక్షించారు.

## ఐపీఎల్‌కు అతీతంగా ఎదగండి

పల్లె వెలుగు



రాత్రికి రాత్రే స్టార్లను చేసే ఐపీఎల్‌కు అతీతంగా ఎదగాలని యువ క్రికెటర్లకు కోహ్లీ పిలుపునిచ్చాడు. క్రికెట్ ప్రపంచం నుంచి గౌరవం అందుకొనేందుకు ఆల్ ఫార్మాట్ ప్లేయర్లుగా,,,యువ క్రికెటర్లకు కోహ్లీ సూచన. రాత్రికి రాత్రే స్టార్లను చేసే ఐపీఎల్‌కు అతీతంగా ఎదగాలని యువ క్రికెటర్లకు కోహ్లీ పిలుపునిచ్చాడు. క్రికెట్ ప్రపంచం నుంచి గౌరవం అందుకొనేందుకు ఆల్ ఫార్మాట్ ప్లేయర్లుగా రాణించాలని సూచించాడు. 'నేటి కాలంలో డబ్బే అన్నింటినీ నడిపిస్తోంది. ఐపీఎల్‌లో 20 బంతుల్లోనే 40-50 పరుగులు చేసి ఒక్కసారిగా పాపులర్ అవుతున్నారు. ఆర్థికంగానూ సౌకర్యవంతమైన స్థితికి చేరుకొంటున్నారు. అయితే, అదే అంతిమ లక్ష్యం కారాదు' అని ఆర్సీబీ ఇన్నోవేటివ్ ల్యాబ్స్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్‌లో కోహ్లీ అన్నాడు. ఐపీఎల్ మాత్రమే లక్ష్యంగా ప్రయాణం సాగకూడదని యువ ఆటగాళ్లకు విరాట్ సూచించాడు. తాను మళ్లీ క్రికెట్‌ను ఆస్వాదించడానికి కోచ్‌లు రాహుల్ ద్రవిడ్, విక్రమ్ రాథోడ్ ఎంతో సహకారం అందించారన్నాడు.

# జలధార -జలహారతి పనుల ప్రభావ అంచనాకు ప్రత్యేక చర్యలు





భూగర్భ జల మట్టాల పరిశీలనకు అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు.

క్షేత్రస్థాయి సిబ్బందికి పీజోమీటర్ల వద్ద ప్రాయోగిక శిక్షణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లాలో '100 డేస్ జలధార' మరియు 'జలహారతి' కార్యక్రమాల కింద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) ద్వారా చేపట్టిన పనుల ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని భూగర్భ జల శాఖ డిడి హెచ్‌ఎం రఘురాం తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన పీజోమీటర్ల వద్ద క్షేత్రస్థాయి సిబ్బందికి భూగర్భ జల మట్టాలను కొలిచే విధానాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భ జల శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలధార - జలహారతి కార్యక్రమాల ద్వారా భూగర్భ జల మట్టాల్లో వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి పనులు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 'అబ్జర్వేషన్ వెల్స్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాధారణంగా భూగర్భ జలాల శాఖ జిల్లా వ్యాప్తంగా ఉన్న 109 పీజోమీటర్ల ద్వారా మాత్రమే నీటి మట్టాలను నమోదు చేస్తోందన్నారు. అయితే ఈ పీజోమీటర్లు అన్ని పనుల ప్రాంతాలకు అందుబాటులో లేకపోవడంతో, జలధార - జలహారతి పనులు చేపట్టిన ప్రాంతాల వద్ద ప్రత్యేక అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు చేసి, అక్కడి భూగర్భ జల స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించి నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా చేపట్టిన పనుల ఫలితాలు, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు విధానం, వాటర్ లెవెల్స్ కొలిచే పద్ధతులు, డేటా నమోదు విధానం తదితర అంశాలపై డ్వామా క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు ఆత్మకూరు, నంద్యాల డివిజన్ల సిబ్బందికి పీజోమీటర్ వద్ద ప్రాయోగిక శిక్షణ నిర్వహించారు. శిక్షణ ద్వారా ఫీల్డ్ స్థాయిలో ఖచ్చితమైన కొలతలు నమోదు చేసే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని భూగర్భ జల శాఖ డిడి తెలిపారు.

## జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అధికారికంగా పదవీ బాధ్యతలను నూతన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానం, శాఖల వారీ పరిపాలనా అంశాలపై సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ సూచించారు.



## ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసె చిన్నారుల జీవితాలు ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశంలో మౌలానా గౌస్ పీర్

పల్లె వెలుగు నంద్యాల రూరల్.





చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఒ) నంద్యాల యూనిట్ నాలుగు రోజులుగా అంటి కోట మస్జిద్ పై అంతస్తులో జరిగిన ఫాస్ట్ ట్రాక్ "వేసవి శిక్షణా తరగతులు" ముగింపు సమావేశంలో సిఐఓ రాష్ట్ర కార్యదర్శి మౌలానా గౌస్ పీర్ నిజామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, దేశ ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసే చిన్నారుల జీవితాలను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లితండ్రులదే అన్నారు. పిల్లలకు తల్లి తండ్రి రోల్ మాడలని, పసి హృదయాల పై ప్రేమ, ఆప్యాయతలు, పరస్పరం సహాయం, దేశ భక్తి జనించే విధంగా పెద్దలు, ఉపాధ్యాయులు మసలుకోవాలని గౌస్ పీర్ హితవు పలికారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ మాట్లడుతూ మొక్కై వంగనిది మానై వంగనట్లు పిల్లలను సోషల్ మీడియా తదితర అలవాట్లు పట్ల నియంత్రించాలని, పిల్లలు నైపుణ్యాలు గుర్తించి ప్రోత్సహించడంలో తల్లి తండ్రి, ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు. మంచి పేరంటింగ్ పిల్లకు అందివ్వాలన్నారు. నాలుగు రోజుల శిక్షణలో రాణించిన పిల్లలకు గ అతిధులతో బహుమతులు, సర్టిఫికేట్లు, క్యాష్ అవార్డులు కూడా అందజేశారు. నూటయాభైకి పైగా చిన్నారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఉదయం తొమ్మిది నుండి సాయింత్రం ఐదు వరకు ఆద్యంతంగా జరిగింది చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. నంద్యాల సిఐఒ కోఆర్డినేటర్ శ్రీమతి ఫిర్దోష్ బాను, ఉజ్మా బాను ఆధ్వర్యంలో జరిగిన సమ్మర్ క్లాసులను జేఐహెచ్ మహిళా విభాగం నాజిమ బేగం అమ్తుస్సలాం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జమాత్ జిల్లా బాధ్యులు హాఫీజ్ షోయబ్ జమా, జకరియా, ఐటా అధ్యక్షులు ముహమ్మద్ సలీం, సయ్యద్ జమీలుద్దీన్, వరంగల్ సలీం, ఎస్ఐఒ హిదాయతుల్లా, అబ్దుల్లాహ్, జిఐఓ ఉజ్మా అఖీలా, ఫిర్దోష్, సీమా కౌసర్,రబ్బికా, బిల్కీస్ తదితర సభ్యులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# ఫలితాలు ఇస్తున్న బడి పిలుస్తోంది







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 19 :**

బడి ఈడు కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ, వారికి అవగాహన కల్పించాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరులో మంగళవారం తాసిల్దార్ పద్మావతమ్మ, మండల విద్యాశాఖ అధికారి యశోద విద్యా శాఖకు చెందిన అధికారులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో వీవర్స్ కాలనీ లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఐదు సంవత్సరములు పైబడిన పిల్లల తల్లిదండ్రులతో అధికారులు మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న అధికారుల సూచన మేరకు ఐదు మంది పిల్లలను స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే తడవుగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంతో, అధికారులు చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. ఈ సందర్భంగా తాసిల్దారు పద్మావతమ్మ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. క్వాలిఫై టీచర్లతో పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. పాఠశాలల్లో విశాలమైన గదులు అన్ని వసతులను సౌకర్యాలను ప్రభుత్వం కల్పించడం జరిగిందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి యశోద మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రభుత్వం న్యూమరసి ద్వారా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. దీనివల్ల పాఠశాల లో విద్యార్థులు చదవడం రాయడంతో పాటు ప్రాథమిక లెక్కలు నేర్చుకొని సామర్థ్యం పెంచడమే లక్ష్యమని అన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చక్కని యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు రావాలని మండల విద్యాశాఖ అధికారి యశోద విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, భాస్కర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సీఆర్పీలు అజ్మతుల్లా, రాజశేఖర్,శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మహబూబ్బాషా అంగన్వాడి టీచర్లు ఆనందమ్మ, సునీత, రామేశ్వరమ్మ,శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడులకు వద్దు ప్రభుత్వం బడులకు పంపండి






**దొర్నిపాడు మే 19 పల్లె వెలుగు న్యూస్**

మీ పిల్లలు చదువులో బంగారు భవిష్యత్తు పొందాలంటే ప్రైవేట్ బడులు మాని ప్రభుత్వ బడుల్లో చేర్పించండి అంటూ మండల ప్రత్యేక అధికారి గోవిందునాయక్ ఎంపీడీవో సావిత్రిలఆధ్వర్యంలో మండల విద్యాధికారులు మనోహర్ రెడ్డి ,రామచంద్రయ్య ఉపాధ్యాయ బృందం మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుట వలన డబ్బులు పోవడమే కాకుండా ఒత్తిడి వల్ల నాణ్యమైన విద్యను కూడామీపిల్లలు పొందలేరని వారన్నారు, ప్రభుత్వ పాఠశాలలో రుచికరమైన భోజనము ,వైద్య పరీక్షలుతోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలు,ఉత్తమవిద్య శారీరక దృఢత్వానికిఅవసరమైన క్రీడల లోమీచిన్నారులకు మంచి నైపుణ్యాన్ని నేర్పుతారన్నారు మంగళవారముదొర్నిపాడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందించే విద్యాబోధనను పిల్లల తల్లిదండ్రులకు వివరించి ముగ్గురు పిల్లలను ఎంపీపీ పాఠశాలలో చేర్పించడం జరిగిందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు -ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

**డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంల హత్యలు దళితులు మర్చిపోలేదు!**

**ఓట్ల కోసమే వైకాపా నేతల కపట ప్రేమ, దళిత నాటకాలు!**

**పెట్రోల్ ధరలపై వైసీపీ ధర్నాలు హాస్యాస్పదం.. నిప్పులు చెరిగిన పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు.**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

గడిచిన ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో దళితులపై జరిగిన అమానవీయ దాడులను రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా దళిత సమాజం ఎన్నటికీ మరిచిపోదని పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె నేతృత్వంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నేతల ద్వంద్వ విధానాలపై ఘాటుగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలపై అనేక దారుణమైన దాడులు, హత్యలు జరిగాయని మండిపడ్డారు. నాడు కనీసం మాస్కులు అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి, వేధించి, చివరకు ఆయన చావుకు కారణమైంది వైసీపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. వైకాపా మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు తన సొంత దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి, శవాన్ని కారులో తెచ్చి 'డోర్ డెలివరీ' చేసిన అమానుష ఘటనను ఏ దళితుడూ మరువలేదని ఆమె గుర్తుచేశారు. "అధికారంలో ఉన్నప్పుడు దళితులను వేధించి, చంపి.. ఇప్పుడు ఎన్నికల్లో ఓట్ల కోసం, కేవలం రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నేతలు దళితుల పేరుతో కపట నాటకాలు ఆడుతున్నారు. దళితులపై ప్రేమ ఉన్నట్టు నటిస్తూ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు." గౌరు చరితా రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే పెట్రోల్ ధరలపై వైసీపీ నిరసనలు హాస్యాస్పదం గత ప్రభుత్వంలో పన్నుల బాదుడుతో పెట్రోల్, డీజిల్ ధరలను ఆకాశానికి చేర్చి, రాష్ట్రాన్ని లూటీ చేసిన వైసీపీ నేతలు.. ఇప్పుడు ఇంధన ధరల పెంపుపై ప్రజల్లో నిరసనలు తెలపడం అత్యంత హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. నాడు ఇంధన ధరలపై గొంతు విప్పని వీరు, నేడు రోడ్లపైకి రావడం ప్రజా వంచనేనన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం 'ఇంధన పొదుపు



ఉద్యమానికి' పిలుపునిచ్చారని.. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజానుకూల నిర్ణయాలను, రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని ప్రజలంతా పూర్తిస్థాయిలో స్వాగతిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తేల్చిచెప్పారు. ముఖ్య నాయకుల హాజరు: ఈ మీడియా సమావేశంలో టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కూడూరి అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, కల్లూరు మండల నాయకులు వాకటి మాధేష్, నంద్యాల జిల్లా డి.వి.ఎమ్.సి (ణఎవీజ) మెంబర్ దానం మరియు ఇతర ముఖ్య కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరగట్టులో ఐదు నెలల హుండీ ఆదాయం రూ.4.50 లక్షలు





**హోళగుంద పల్లె వెలుగు మే 19**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప, వైస్ చైర్మన్ లోకేశ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో ఐదు నెలల కాలానికి గాను రూ. 4. 50 లక్షల నగదు ఆదాయం, 20 గ్రాముల వెండి వచ్చినట్లు వెల్లడించారు. భక్తులు సమర్పించిన ఈ హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హుండీ లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై సర్కారు నిర్లక్ష్యం

**రామారెడ్డి, మే 19 : పల్లె వెలుగు**

వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నిత్యం రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నా సర్కారు నుంచి స్పందన కరువైంది. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు నిప్పు పెడుతూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో గంటల వ్యవధిలోనే పంటకు నిప్పు పెట్టిన ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఘటన ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతోపాటు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నది. ఆగ్రహించిన రైతులు.. వడ్లకు నిప్పు పెట్టి నిరసన వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. నిత్యం రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నా సర్కారు నుంచి స్పందన కరువైంది. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు నిప్పు పెడుతూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో గంటల వ్యవధిలోనే పంటకు నిప్పు పెట్టిన ఘటనలు చోటు చేసుకోవడం గమనార్హం. ఈ ఘటన ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతోపాటు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నది. వడ్లు కాంటాలు చేయడం లేదని, ఒకవేళ చేసినా మిల్లులకు తరలించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రామారెడ్డి మండలంలో రైతులు ధాన్యానికి నిప్పుపెట్టారు. మంగళవారం రాజమ్మ తండాలో ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టి నిరసన తెలిపారు. పంటకోసి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే హమాలీలు, లారీల కొరత పేరుతో కాంటాలు వేయడం లేదని రైతులు మండిపడ్డారు. మరోవైపు, ఇసన్నపల్లి గ్రామంలోనూ రైతులు సోమవారం రాత్రి ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టి నిరసన తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయకపోవడం, అకాల వర్షాలు వెంటాడుతుండడంతో ఆగ్రహానికి లోనైన రైతులు వడ్లకు నిప్పు పెట్టి సర్కారు తీరును ఎండగట్టారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో. రెండురోజుల్లో ధాన్యం తరలిస్తామని హామీ... రాజమ్మతండాలో కాంటా చేసి నెలలు గడిచినా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించకపోవడంతో ల్యాగల నరేశ్ అనే రైతు తన ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టాడు.

# రుద్రవరంలో నేడు మెడికల్ షాప్ ల బంద్

**రుద్రవరం. పల్లె వెలుగు :**



ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు నేడు (మే 20) నిర్వహించబోయే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రుద్రవరం మండలంలోని మెడికల్ షాపుల యజమానులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, అలాగే నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మండల మెడికల్ షాపుల యజమానులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగ శేషయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులు టంగుటూరు శ్రీను, గుండా వీరయ్య, పెరుమాళ్ళ వెంకట సుబ్రమణ్యం, రాచమడుగు సతీష్, ఎంద్రపల్లి ప్రభాకర్, పవన్ తదితర మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా రోగులకు కలిగే అసౌకర్యానికి తాము విచారిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి



జాబ్ క్యాలెండర్ అవగాహన సదస్సులో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి యువత పాలాభిషేకం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

యువత సమయాన్ని వృథా చేయకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా యువజన సంక్షేమ శాఖ (సెట్కూర్), ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 'జాబ్ క్యాలెండర్ 2026'పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ఉగాది పర్వదినాన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిందని గుర్తుచేశారు. ఉద్యోగాలకు సకాలంలో నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేయడం ద్వారా యువతలో నిరాశను దూరం చేసి, వయోపరిమితి దాటకముందే ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగ కరదీపిక విడుదల. సదస్సులో భాగంగా 2026 సంవత్సరంలో భర్తీ చేయనున్న ఉద్యోగాల వివరాలు, సిలబస్, మార్కుల కేటాయింపు, అర్హతలతో కూడిన 'ఉద్యోగ కరదీపిక'ను ఎంపీ నాగరాజు విడుదల చేసి, విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. మెగా డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీతో పాటు యూనివర్సిటీ అధ్యాపక పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసినందుకుగానూ విద్యార్థులు, యువతీ యువకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని అవగాహన సదస్సులు: సెట్కూర్ సీఈవో సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిపుణులతో మరిన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, గణిత నిపుణులు వేణుగోపాల్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో గ్రామసభలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 19 :**

జన బాగే దారి, సబ్సే దూర్, సబ్సే పహలే ద్వారా గిరిజన ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపరెడ్డి గుంట చెంచుగూడెంలో అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ సమస్యలను అధికారుల ముందు ప్రస్తావించారు. చెంచుగూడెం లో ఇల్లు నిర్మించాలని నీటి సౌకర్యం కల్పించాలని అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. కాలనీలో ఒక బోరు మాత్రమే ఉందని ఆ బోర్లు కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, అందులో నుండి గంటసేపు మాత్రమే నీళ్లు వస్తాయి అని, తర్వాత నీళ్లు రావాలంటే గంట సేపు వరకు వేచి ఉండాలని పేర్కొన్నారు. అటవీ శాఖ క్యాంప్ ఆఫీస్ వద్ద ఒక బోరు ఉందని అది కూడా కిలోమీటర్ దూరంలోనే ఉందని పేర్కొన్నారు. ఆ బోరు ద్వారా విద్యుత్ మోటారు ఏర్పాటు చేసి, గూడెం వరకు పైప్ లైన్లు ఏర్పాటు చేస్తే నీటి కొరత తీరుతుందని పేర్కొన్నారు. జల జీవన్ పథకం ద్వారా గూడెంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతామని గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహ గిరిజనులకు వివరించారు. గిరిజన గూడెంలలో అందరము ఉపాధి పనులకు వెళ్తున్నామని, ఇందుకు సంబంధించి ఫోటోల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం వల్ల తమకు ఇబ్బందిగా ఉందని గిరిజనులు పేర్కొన్నారు. ఫోటోల విధానాన్ని తొలగించాలని అధికారులను కోరారు. ఈ విషయంపై అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనులలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, అక్రమాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పద్ధతిని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఫోటోలో తొలగింపు విధానం సాధ్యం కాదని గిరిజనులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకట్రాముడు తోపాటు హౌసింగ్,వెలుగు, వైద్య శాఖలకు సంబంధించిన క్రింది స్థాయి అధికారులు పాల్గొన్నారు. తర్వాత ఈర్నపాడు గ్రామానికి సమీపంలో ఉన్న నాయుని చెరువు చెంచుగూడెంలో కూడా అధికారులు గ్రామసభ నిర్వహించారు. గూడెంలో రోడ్లు నిర్మించాలని, పక్క గృహాలు నిర్మించాలని గిరిజనులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## డ్రై సోయింగ్ తో పంట భూములకు రక్షణ

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 19 :**

ఫ్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానంతో పంట భూములకు రక్షణ ఏర్పడుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో ఫ్రీ మాన్సూన్ డ్రైవ్ సోయింగ్ విధానం పై ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ తొలకరి వర్షాలు కుడిచే ముందు భూమి ఎండ తీవ్రత ప్రభావం నుంచి రక్షించేందుకు ఫ్రీమాన్సూన్ డ్రై షోయింగ్ విధానం రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఏడాది ఎల్ నీలో ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని అందుకుగాను ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి రైతు పంటలు వేసే ముందు తప్పనిసరిగా నవధాన్యాల సాగును చేపట్టాలని సూచించారు. వివిధ రకాల విత్తనాలతో భూమిలో సాగు చేయడం వల్ల పచ్చిరొట్టగా ఉపయోగపడే కాకుండా నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. తద్వారా మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించి తదుపరి వేసే పంటలకు అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం కలాం, ఏఈఓ లక్ష్మయ్య, వి ఏ ఏ శ్రీనివాస్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరయ్య, శ్రీ కుమార్ లక్ష్మీ, సౌజన్య తో పాటు రైతులు పాల్గొన్నారు.




# జీవితం ఒక రంగుల రాట్నం

**పల్లె వెలుగు :**

మనిషి జీవితంలో కాలం చక్రం ముఖ్యమైంది చక్రం పైన కదిలే రంగుల రాట్నమే జీవితం.కాల చక్రం క్షణ కాలం నిన్ను ఆకాశానికి తీసుకెళ్తుంది.మరు క్షణంలోనే నేల పైకి లాగుతుందిపైకి వెళు తున్నప్పుడు కలిగే సంతోషంకిందికి వచ్చినప్పుడు కలిగే కలవరంరెండు క్షణ కాలం ముచ్చట్లేనని గుర్తు చేస్తూ సాగుతుంది.జీవనపయనంజీవితంలో కష్ట సుఖాలు కలిమి లేములు కావడి కుండలేకలిమి అనే రంగు వెలిగిపోతుంటేలేమి అనే రంగు వెక్కిరిస్తోందికష్ట సుఖాల రంగులన్నీ కలిపి జీవితంలో నాటకాలుఆడిస్తాయిజీవితం.ఒక నాటకంమనిషిపాత్రలుపోషించాలి.బాధ్యతలుఅనుబంధాలు కొనసాగించాలి.జీవితం సంఘర్షణల మయంసవాళ్లుప్రతిసవాళు సమస్యలుసంక్షోభాలచక్రబంధంలో చిక్కుకొని సుఖ దుఃఖాలు అనుభవించాలి.లక్ష్య సాధనలో విఫలమైతే ఏడవకు రెట్టింపైన ఉత్సాహంతో విజృంభించు సామర్థ్యాన్ని నిరూపించు విజయాన్ని చేపట్టు పడిపోయాయని బాధపడకుపైకిలేచేసమయంవస్తుంది.గెలిచాననే గర్వం వద్దుపతనం చెందే కాలం ఉంటుంది.జీవితమంటే సుఖాలుమెరుపులు కష్టాల మబ్బులు దాటుకుంటూ వెళ్ళాలిజీవితం పూల బాట కాదుముళ్ళ బాటను దాటుతూ వెళ్ళాలిజీవితమనే రంగుల రాట్నంలో సమతుల్యత కోల్పోవద్దు.జీవితం కేవలం భౌతిక రూపం కాదు నిరంతరం ప్రవహించేజీవన స్రవంతి ఆప్రవాహంలోప్రతి హృదయానికి సుమధుర అనుభూతుల పరిమళాలు ఉంటాయి.కాలం అనే తోటలో సమస్యల ఎండ తీవ్రతకు ఆశల రేకులు వాడిపోవచ్చుకానీ అంతరాత్మలో దాగి ఉన్నఆత్మవిశ్వాసంజీవితాంతంఉంటుంది.జీవితంలో బాధలు గాయాలనుండి సహనమనే అద్భుత సుగంధం జనిస్తుంది.నలుగురికి ప్రేమపంచడంతోజీవితంపరిమళభరితమౌతుంది.స్వార్థపు చీకట్లను చీల్చుకుంటూఆశయాల అమృతాన్ని చిలకరిస్తూ రేపటికి గెలుపుకు నేడే పునాది వేస్తూ జీవించడమే జీవిత పరమార్థం మనం కనుమరుగైన మనం వదిలి వెళ్లిన మంచితనపు జ్ఞాపకాలుజగత్తులో అంతర్లీనంగా ఉంటాయి.జన్మకు సార్ధకతను ఇస్తూధైర్యంగా ముందుకు సాగడమే జీవితచక్రంఉజ్వలభవిష్యత్తుజీవితానికి



ఆశఅనేవెలుగునివ్వాలి.ప్రగతిశీల సమాజ నిర్మాణమే నీకర్తవ్యం కావాలి.అంతరాలు ఎరగని సామాజిక సమరసతను స్వాగతిద్దామానవీయ పరిమళాల ప్రగతికి పురోగతికి బాట వేద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం,కాలమిస్ట్ రచయిత,మాజీ ఎస్ ఎస్ ఎస్ అధికారి,మాజీ కరెస్పాండెంట్ ,జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్.

## విద్యార్థులకు యూనిఫాం దుస్తుల క్లాత్ మంజూరు



**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే ఉచిత యూనిఫాం దుస్తుల క్లాత్ మండల స్టాక్ పాయింట్‌కు చేరుకున్నట్లు మండల విద్యాశాఖాధికారులు వెంకటస్వామి రెడ్డి మరియు లక్ష్మీ లు తెలిపారు. నూతన విద్యా సంవత్సరానికి గానూ మండలంలోని 2,018 మంది బాలురు, 2,315 మంది బాలికలు.. మొత్తం 4,333 మంది విద్యార్థులకు ఈ దుస్తులు మంజూరయ్యాయని, ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి మూడు జతల చొప్పున యూనిఫాం క్లాత్‌ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌కు చేరుకున్న ఈ దుస్తులను త్వరలోనే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

## బాలికలకు భరోసా అందరి బాధ్యత

**పల్లె వెలుగు :**




సమాజం పురోగతికి నిజమైన కొలమానం మహిళలకు, ముఖ్యంగా బాలికలకు లభించే భద్రత, గౌరవం, న్యాయంలోనే ఉంటుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావటం ఒక చేదు నిజాన్ని బట్టబయలు చేసింది. సమాజం పురోగతికి నిజమైన కొలమానం మహిళలకు, ముఖ్యంగా బాలికలకు లభించే భద్రత, గౌరవం, న్యాయంలోనే ఉంటుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావటం ఒక చేదు నిజాన్ని బట్టబయలు చేసింది. చట్టాలు ఎన్నో ఉన్నా, సెక్షన్లు ఎన్నెన్ని ఉన్నా, పోరాటాలు ఎన్ని జరిగినా..అధికార బలం, అంగబలం, ఆర్థిక బలం ఉన్నవారి ఎదుట బాధితులు ఇంకా న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి పూర్తిగా మారలేదని ఈ ఘటన స్పష్టం చేసింది. చట్టం లక్ష్యం ఏమిటి? వాస్తవం ఏమిటి పోక్సో చట్టం ఒక స్పష్టమైన లక్ష్యంతో రూపొందింది. 18 ఏండ్లలోపు బాలికలను లైంగిక నేరాల నుంచి రక్షించటం, నేరస్థులపై కఠిన శిక్షలు విధించటం, మైనర్లకు అనుకూలమైన విచారణ వాతావరణాన్ని కల్పించటం, వారి గోప్యతను కాపాడటం, త్వరితగతిన న్యాయం అందించటం. తాజాగా పోక్సో కేసు వెలుగుచూసిన తర్వాత ప్రజల మనసులో మెదిలే ప్రశ్న ఒక్కటే..చట్టాలు పుస్తకాల్లో ఉన్నంత బలంగా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా? మైనర్ బాలికపైనే విచారణ ఎందుకు? ఒక బాలిక ధైర్యంగా తనకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టినప్పుడు, సమాజం ఆమెకు అండగా నిలబడాలి. కానీ మనం చూస్తున్నది దానికి పూర్తి విరుద్ధం.

# రిటైర్డ్ ఉద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరాలు జరిగే అవకాశం

## స్వీయ నియంత్రణ ఉండాలని పలు సూచనలు



నంద్యాలలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు'. -ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు "సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు"ఘనంగా నిర్వహించబడింది. విశ్రాంతి ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సుకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా తమ అమూల్యమైన సలహాలను సందేశాలను సైబర్ క్రైమ్ గురించి మాట్లాడడం జరిగినది ఈ సైబర్ క్రైమ్ గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ ,ఇంటర్నెట్ లేదా మొబైల్ ఫోన్లో ద్వారా వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం ఆర్థికంగా మోసం చేయడము లేదా భద్రతకు ముప్పు కలిగించే చట్టవిరుద్ధమైన కార్యకలాపలపై నిఘా ఉంచి వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేయడం ఈ సమాజానికి నష్టం కలిగిస్తాయి మరి ముఖ్యంగా బ్యాంక్ అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటిపి చెప్పాలని భయపెట్టి డబ్బులు కాజేయడం బ్యాంకు లేదా ఇతర ప్రసిద్ధ సంస్థల పేరిట నకిలీ మెసేజ్లు లింకులు పంపి వినియోగదారుల పేర్లు పాస్వర్డ్లు క్రెడిట్ కార్డుల వివరాలు దొంగిలించడం సైబర్ వేధింపులు సోషల్ మీడియా ద్వారా వ్యక్తులను ముఖ్యంగా మహిళలను భయభ్రాంతులకు గురిచేసి వేధించడం ,ఒక సంస్థ లేక వ్యక్తి అనుమతి లేకుండా వారి కంప్యూటర్ సిస్టమును హాక్ చేసి రహస్య సమాచారాన్ని దొంగిలించడం , పై వాటి ద్వారా పదవి విరమణ చేసిన ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి ఆర్థిక దోపిడీ చేయడము సైబర్ నేరగాలకు పరిపాటైనది అన్నారు . కావున విశ్రాంతి ఉద్యోగులు ఇప్పుడు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని మీ యొక్క సెల్ ఫోన్లను ఎటువంటి పరిస్థితుల్లో అజాగ్రత్తగా వాడకుండా సరైన పద్ధతిలో వాడుకోవడం నేర్చుకుంటేనే మీ యొక్క బ్యాంకు ఖాతాల నుండి ఆర్థికంగా దెబ్బతినకుండా ఉండడానికి సహాయపడుతుందని , అందరికీ తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగినది . ఈ సైబర్ క్రైమ్ సమావేశము నందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల లింగస్వామి తనదైన శైలిలో మాట్లాడుతూ ప్రస్తుతము సైబర్ క్రైమ్ అనేటువంటి వ్యవస్థీకృత నేరాలతో సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విశ్రాంతి ఉద్యోగుల పైన, ఉద్యోగాలు చేస్తున్న వారి పైన , అమాయకులైన మహిళలపై నేర బూచి చూపుతూ వారి వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలను అమాంతము కొల్లగొట్టడం మొదలగు వాటిపై తగు జాగరుకతతో మన ఫోన్ లను సరైన పద్ధతులు వాడుకోవలసిందిగా విన్నవించడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటరామయ్య జిల్లా అధ్యక్షులు కే రామసుబ్బయ్య , అసోసియేట్ ప్రెసిడెంట్ గఫార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ వీ.కే మల్లారెడ్డి, ట్రెజరర్ ఎస్. ఖాసింవలి, వైస్ ప్రెసిడెంట్ డీ కయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వరరాజు మరియు గౌరవ పెన్షనర్ల సంఘ సభ్యులు ఈ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో పాలుపంచుకొని అభినందనలు తెలపడం జరిగినది.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన తెలుగుయువత నాయకులు

దళిత అధికారిని అవమానించడంపై తీవ్ర ఆగ్రహం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ, వారిని బెదిరింపులకు గురిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 14వ తేదీన కర్నూలు కలెక్టరేట్ ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో జక్కంపూడి రాజా విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు తెలుగుయువత ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఎదుట నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి, జక్కంపూడి రాజాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు.దళిత అధికారిపై వ్యాఖ్యలు దారుణం.. ఈ సందర్భంగా జూటూరు రవికుమార్ మాట్లాడుతూ, త్రీటౌన్ సీఐని ఉద్దేశించి జక్కంపూడి రాజా అత్యంత అవమానకరంగా మాట్లాడటం దారుణమన్నారు. ఒక దళిత పోలీస్ అధికారిని టార్గెట్ చేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులను, విధి నిర్వహణలో ఉన్న అధికారులను బహిరంగంగా బెదిరించడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని హితవు పలికారు. తక్షణమే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు.. ఈ నిరసన కార్యక్రమంలో మరియు ఎస్పీని కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్ పామన్నా, క్రాంతి, జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ మల్లికార్జున గౌడ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు శివ, ప్రభాకర్, చంద్రశేఖర్, నారాయణ రెడ్డిలతో పాటు తెలుగుదేశం పార్టీ, దళిత సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యం



ఆర్డీఓ కె.పి. నరసింహులు

**పల్లె వెలుగు -డోన్**

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడ్డాయని, తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని నంద్యాల జిల్లా ధోన్ డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.పి. నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గోసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆయన ఐసీడీఎస్ సీడీపీఓ షంషాద్ బేగంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో 'బడిబాట' (ప్రవేశాల) కార్యక్రమం తీరును వారు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ఒకటో తరగతి అర్హత గల పిల్లల తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న నాణ్యమైన విద్య, వసతుల గురించి



వివరించారు. అధికారుల కౌన్సిలింగ్ అనంతరం పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. ఉమాదేవి, పి.ఎస్. హెచ్.ఎం. షక్రుద్దీన్, ఉపాధ్యాయులు జానకిరాముడు, సుందరరామయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ కుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పుష్పలత, మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సుందరయ్య సేవలు మరువలేనివి



**మహానంది, పల్లె వెలుగు**

పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు నరసింహ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సుందరయ్య నగర్ సీపీఎం కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల కోసం పోరాడిన గొప్ప యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాగుణం అలవర్చుకోవాలని, అప్పుడే దేశ ప్రగతికి ఉపయోగపడతారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమస్యలపై పోరాటం చేయాలని, అవసరమైతే.. ఉద్యమబాట పట్టాలని, ఆ కాలంలోనే సుందరయ్య ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి జాతిని మేల్కొల్పారని కొనియాడారు. మహోన్నత వ్యక్తి సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య యొక్క ఆశయాలను సాధించే దిశగా యువకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, రమణ, నాగార్జున, మహమ్మద్ హుస్సేన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మే 19 ) :--**

బేతంచర్ల మండలంలోని బుగ్గనపల్లె గ్రామంలో శ్రీ సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా గ్రామ జాతర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ , గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ ,గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# అగ్ని ప్రమాదం కాలిపోయిన 12 మామిడి చెట్లు

రూ 1 లక్ష నష్టం.

**రుద్రవరం. పల్లె వెలుగు :**



మండల కేంద్రం రుద్రవరం సమీపంలో పేట జనార్ధన్ అనే రైతు సాగుచేసిన మామిడి తోట లోని 12 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు బాధితుడు తెలిపారు. బాధితుడు పేటజనార్ధన్ తెలిపిన వివరాల మేరకు సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో సర్వే నెంబర్ 770 సంబంధించి 2 ఎకరాల మామిడి తోటలోని 12 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి అన్నారు. గుర్తుతెలియని కొందరు వ్యక్తులు మామిడి తోట గట్టుకు నిప్పు పెట్టడం వల్ల అది కాలుకుంటూ వచ్చి మామిడి చెట్లు కాలినట్లు పేర్కొన్నారు. చెట్లకున్న మామిడి కాపును తొలిసారి కోశామని రెండో విడత కోసేలోపే కాపుదల ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల మామిడి చెట్లు కాలిపోయి నష్టం వాటిల్లినదని ఈ ప్రమాదంలో సుమారు రూ 1 లక్ష నష్టం జరిగిందని నష్టపరిహారం అందించి అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా అధికారులు నేరం చేసిన వారిని కనిపెట్టి శిక్షించినట్లయితే ఇలాంటి సంఘటనలు జరగవని తెలిపారు.

## ఆకస్మికంగా ఎరువుల దుకాణాల తనిఖీ





రుద్రవరం. పల్లె వెలుగు :

రుద్రవరం మండలం లోని ఆలమూరు గ్రామం లో ఉన్న పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ ఉపసంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ ఎరువుల డీలర్స్ అందరూ తప్పనిసరిగా బిల్ బుక్స్ స్టాక్ రిజిస్టర్ పట్టిక తప్పనిసరిగా మెయింటైన్ చేయాలనీ సూచించారు.ఎరువులను అధిక ధరలకు విక్రయించిన బ్లాక్ మార్కెట్ కి తరలించిన ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని లైసెన్స్ లు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ కు సంబందించిన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచామని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు మరియు సునీల్ కుమార్,దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## రుద్రవరం లో బడి పిలుస్తోంది

రుద్రవరం. పల్లె వెలుగు :

మండల కేంద్రం రుద్రవరంలో మంగళవారం ‘బడి పిలుస్తోంది’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుపేటలో విద్యార్థుల చేరికలపై ఉపాధ్యాయులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ… “5 సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బడి వయసు పిల్లలెవరూ బడికి దూరం కాకూడదని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫార్ములు, షూస్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మరియు డిజిటల్ బోధన వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్‌కు దీటుగా లభిస్తున్న ఈ నాణ్యమైన విద్యను తల్లిదండ్రులంతా సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి“ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవీణ, ఎంపీడీఓ ఎన్. భాగ్యలక్ష్మి, ఎంఈఓ ఎం. వెంకటస్వామి రెడ్డి, ఎంఈఓ- ఎన్. లక్ష్మి, హెచ్ఎం ఎన్. వెంకటరమణ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బుగ్గానపల్లె లో గ్రామదేవతల జాతరకు హాజరైన మాజీమంత్రి బుగ్గన





పల్లెవెలుగు ( మే19 ) బేతంచెర్ల:--

బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గాని పల్లి గ్రామంలో మంగళవారం సుంకులమ్మ, బొడ్రాయి, నాగుల కట్ట, గ్రామదేవతల జాతర మహోత్సవం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాల అందజేశారు. అనంతరం బుగ్గానపల్లె గ్రామ వైసీపీ నాయకుల వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి అందర్నీ అపాయంగా పలకరించారు. అలాగే కొలుములపల్లె గ్రామ వైసిపి నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, కొమ్మూరు కొటాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీరాములు శుభకార్యానికి హాజరయ్యారు. మాజీమంత్రి బుగ్గన వెంట ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, కౌన్సిలర్లు ఇబ్రహీం, చింతా నాగిరెడ్డి,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు రుద్రవరం నారాయణ, మర్రికుంట మురళీధర్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి,బుగ్గానపల్లి, కొలుములపల్లె, కొమ్మూరు కొట్టాల గ్రామ వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత వైసీపీ పాలనలో ఎస్సీలపై దౌర్జన్యాలు అత్యంత బాధాకరం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి







**సామాజిక న్యాయం పేరుతో ప్రజలను మభ్యపెట్టారు**


**అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

పల్లె వెలుగు -ప్యాపిలి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ వర్గాలపై చోటుచేసుకున్న దౌర్జన్యాలు, అన్యాయాలు వివక్షాత్మక ఘటనలను మాజీ కేంద్ర మంత్రివర్యులు, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం డోన్ పట్టణంలోని చిగురుమాన్‌పేట నందు నిర్వహించిన ఒక ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సమాజానికి తక్షణమే న్యాయం చేయాలని, బాధితులకు పూర్తి స్థాయిలో రక్షణ, భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గత వైఎస్సార్సీపీ పాలనలో సామాజిక న్యాయం పేరుతో ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. వాస్తవానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర బలహీన వర్గాల హక్కులను కాలరాసే విధంగా గత ప్రభుత్వం పాలన సాగించిందని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో ఎస్సీలపై దాడులు, బెదిరింపులు, భూకబ్జాలు, తప్పుడు కేసులు నమోదు చేయడం వంటి ఘటనలు విపరీతంగా పెరిగినా, అప్పటి ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. అనేక ప్రాంతాల్లో ఎస్సీ యువతపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, బాధిత కుటుంబాలు న్యాయం కోసం తిరిగినా సరైన స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. “సామాజిక న్యాయం అంటే కేవలం మాటల్లో చెప్పడం కాదు... ప్రతి బలహీన వర్గానికి రక్షణ, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడమన్నారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన సబ్-ప్లాన్ నిధులను గత పాలకులు పక్కదారి పట్టించారని, సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఎస్సీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని ఆరోపించారు. డోన్ నియోజకవర్గంలో ఎస్సీ కాలనీల సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాలనీల్లో రహదారులు, తాగునీరు, విద్యా సదుపాయాల మెరుగుదలతో పాటు, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.(ప్రస్తుత ప్రభుత్వం పారదర్శక పాలనతో పాటు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని కోట్ల పేర్కొన్నారు. ఇకపై ఎస్సీలపై ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించే కుట్రలను తిప్పికొట్టాలని, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తన ప్రజాసేవ కొనసాగుతుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 578 ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి -కలెక్టర్ రాజకుమారి





పెండింగ్ సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి : అధికారులకు కలెక్టర్ ఆదేశాలు. -ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు ఫాలోఅప్ కొనసాగించాలి : జిల్లా కలెక్టర్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 15వ తేదీన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమం కింద నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ఫిర్యాదుల పరిష్కార ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొత్తం 31 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 578 ఫిర్యాదులు అందగా, వాటి పరిష్కారానికి 93 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం 34 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమైన నేపథ్యంలో, మిగిలిన 544 ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెన్షన్‌లకు సంబంధించినవి 181, రెవెన్యూ శాఖకు 106, సర్వే విభాగానికి 93, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 66, పంచాయతీరాజ్‌కు 30, పోలీస్ శాఖకు 10, వ్యవసాయ శాఖకు 10, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 9, జలవనరుల శాఖకు 9, హౌసింగ్‌కు 7, స్కూల్ ఎడ్యుకేషన్‌కు 7 తదితర శాఖలకు సంబంధించి మొత్తం 578 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి, పిటిషనర్లను స్వయంగా కలుసుకుని సమస్యల మూలాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తర్వాత మాత్రమే దరఖాస్తులను క్లోజ్ చేయాలని, పరిష్కార నివేదికలు స్పష్టంగా మరియు పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. పెన్షన్‌ల విషయంలో అర్హత, అనర్హత అంశాలను స్పష్టంగా దరఖాస్తుదారులకు తెలియజేయాలని చెప్పారు. రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించిన వివాదాల్లో ఇరు వర్గాల వారిని నోటీసులు ఇచ్చి పిలిపించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి తక్షణం అనుమతుల కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, కేవలం స్పందించి వదిలేయకుండా పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్డీఓ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమీక్షలు నిర్వహిస్తూ శాఖల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ, సర్వే, పెన్షన్‌లకు సంబంధించిన సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. జలవనరుల శాఖ పరిధిలోని ట్యాంకుల వద్ద ఆక్రమణల తొలగింపు బాధ్యతను పూర్తిగా రెవెన్యూ శాఖపై మోపడం సరికాదని, భూసరిహద్దులను గుర్తించడం రెవెన్యూ శాఖ బాధ్యత కాగా, ఆక్రమణలను తొలగించడం మరియు భూమిని స్వాధీనం చేసుకోవడం జలవనరుల శాఖ పరిధిలోకే వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే నాలుగు వారాల పాటు ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షలు కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై శాఖల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి అధికారి పనితీరును వ్యక్తిగతంగా పరిశీలిస్తానని స్పష్టం చేశారు.

# వేటకు విరామం -సర్కారు సాయం

**గంగపుత్రులకు రెండో ఏడాది అండగా ప్రజాప్రభుత్వం**

**'మత్స్యకారుల సేవలో' కింద ప్రతీ కుటుంబానికి రూ.20 వేలు జమ**

**1.30 లక్షల కుటుంబాలకు రూ.262 కోట్లు లబ్ధి**

**కావలిలో జరిగిన మత్సకారుల సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఘనత**

**మత్సకారుల జీవనం లో గొప్ప మార్పు.**

**బెస్త రామాంజనేయులు**

**ఏపీ బెస్త సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్.లి**



**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వరుసగా రెండో ఏడాది ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్ష్యకారుల ఖాతాల్లో జమ చేసింది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేసారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల పాటు సముద్రంలో చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. రెండేళ్లలోనే రూ.505 కోట్ల సాయం వేట నిషేధ సమయంలో మత్ష్యకారులకు రూ.20 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్ష్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది ఇవ్వడంతో పాటు లబ్ధిదారుల సంఖ్యను పెంచి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది. సకాలంలో పరిహారం కుటుంబాలకు సహకారం వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వేట సమయంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరిహారం సకాలంలోనే అందిస్తోంది. 2024-25లో 63 క్లెయిమ్స్‌కు రూ.3.15 కోట్లు, 2025-26లో 113 పెండింగ్ క్లెయిమ్స్‌కు రూ.5.65 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. అంతేకాకుండా వారి ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం సీవీడ్ సాగును ప్రోత్సహిస్తోంది.

# ఫిట్స్ తో వ్యక్తి మృతి

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గోపవరం గ్రామంలో ఫిట్స్ వచ్చి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మంగళవారం మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపిన విరాల మేరకు. అస్సాం రాష్ట్రానికి చెందిన బిస్వజిత్ నాత్ అనే వ్యక్తి గోవాకు వెళ్తున్నారన్నారు. ఆర్ ఎస్ గాజుల పల్లె రైల్వే స్టేషన్ వద్ద క్రాసింగ్ కావటంతో ట్రైన్ ఆగింది.బిస్వజిత్ నాత్ మంచినీళ్ల కోసం దిగి వెళ్ళగా అంతలోనే అతని ప్రయాణించే ట్రైన్ వెళ్లిపోయిందన్నారు. మంచినీరు, ఆహారం కోసం రైల్వే పట్టాల మీదుగు నడుచుకుంటూ వెళ్తూ గోపవరం గ్రామానికి వెళ్ళాడు. అక్కడ అరుగు వద్ద కూర్చుని ఎండ దెబ్బకి తాలలేక ఫిట్స్ వచ్చి అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందాడు. ఈ ఘటనపై విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

# చట్టాలపై అవగాహన అవసరం



**మహానంది, పల్లె వెలుగు**

కిషోర బాలలకు చట్టాలపై అవగాహన అవసరం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత, సంరక్షణ అధికారి దర్గయ్య పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో సిడిపిఓ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో బాలల చట్టాలు వాటి ప్రాముఖ్యత గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బాల్యవివాహాలు చేయడం నేరమన్నారు. 18 ఏళ్ల లోపు వివాహం చేయరాదని, వివాహం చేయడం వల్ల వచ్చే ఆరోగ్య, మానసిక సమస్యల గురించి బాలికలకు వివరించారు.బాల బాలికలకు ఏదైనా సమస్య ఉంటే 1098 నెంబర్ కి ఫోన్ చేసి తెలపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువులకు మేతగా ఎండిన వరి పంట



**కేశంపేట, మే 19 : ( పల్లె వెలుగు ) :**

భానుడి భగభగతో రైతులు సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయానికి ఎండిపోతున్నది. మండలంలోని లేమామిడి గ్రామానికి చెందిన రైతు డప్పు బాలస్వామి సర్వేనంబర్ 138లోని రెండెకరాల్లో వరి పంటను సాగు చేశాడు. అడుగంటిన భూగర్భ జలాలు. భానుడి భగభగతో రైతులు సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయానికి ఎండిపోతున్నది. మండలంలోని లేమామిడి గ్రామానికి చెందిన రైతు డప్పు బాలస్వామి సర్వేనంబర్ 138లోని రెండెకరాల్లో వరి పంటను సాగు చేశాడు. ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట చేతికొచ్చే సమయానికి పూర్తిగా ఎండిపోయింది. దాదాపు రూ. 80 వేల వరకు అప్పులు చేసి పంటను సాగు చేశానని, పంట ఎండిపోవడంతో చేసిన అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పంట ఎండిపోవడంతో చేసేది లేక పశువులను మేతకోసం వదిలానని, అధికారులు, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు

- జూన్ రెండున ఘనంగా రాష్ట్ర వేడుకలు
- పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహణకు అధికారులకు ఆదేశాలు
- శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచన



**హైదరాబాద్, 19 మే ( పల్లె వెలుగు ) :**

జూన్ రెండో తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. పరేడ్ గ్రౌండ్, గన్‌పార్క్ వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి శాఖ నుంచి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రముఖుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్స్‌కు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వాటర్‌ప్రూఫ్ షామియానాలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. సభా ప్రాంగణంలో పారిశుధ్య పనులు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం కనిపించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అసెంబ్లీ, సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్‌తో పాటు ముఖ్య ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. వేడుకలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖకు సూచించారు. ఈ నెల ఇరవై ఐదో తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని శాఖలు సంయుక్తంగా రిహార్సల్స్ నిర్వహించాలని వికాస్ రాజ్ స్పష్టం చేశారు.

# పాలమూరు ప్రాజెక్టులకు ప్రాధాన్యం

- పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామన్న ఉత్తమ్
- జూరాల పూడికతీతతో నీటి నిల్వ సామర్థ్యం పెంపు
- పాలమూరురంగారెడ్డిపై బీఆర్ఎస్ ప్రచారం అసత్యమని విమర్శ

**హైదరాబాద్, 19 మే**



ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమానంగా పాలమూరు ప్రాంతంలోని ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పదేళ్ల పాలనలో పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. మరో పదిహేను రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహించి పనుల వేగవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని వెల్లడించారు. జూరాల ప్రాజెక్టులో భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయిందని మంత్రి తెలిపారు. దీనిని పెంచేందుకు డ్యామ్ పునరుద్ధరణ ప్రాజెక్టు కింద ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. అలాగే వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు తొంభై శాతం పూర్తయ్యాయంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూసేకరణ పూర్తి చేయకుండానే గత ప్రభుత్వం పనులు చేపట్టిందని మండిపడ్డారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి తొలి దశలో పలు జిల్లాల్లోని వెయ్యికి పైగా గ్రామాలకు తాగునీరు అందించడంతో పాటు దాదాపు పన్నెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 42 వార్డుల నుండి 52 వార్డులు పెంపు



కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఎన్నికల వార్డుల లిస్టులను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు.

**ఆదోని (పల్లె వెలుగు) :**

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ప్రకటించిన విధంగా ఆదోని పట్టణ మున్సిపాలిటీ నందు 42 వార్డుల నుండి 52 వార్డుల వరకు పెంపుదలకు సంబంధించిన వార్డుల సరిహద్దుల ఓటర్ లిస్టు నమూనాను మున్సిపల్ కార్యాలయం నందు గల సమాచార పట్టిక నందు ఉంచిన లిస్టులను సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, పట్టణ కమిటీ నాయకులు వెంకటేశులు, నాగరాజు తదితరులు పరిశీలించడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ ఆదోని మున్సిపల్ అధికారులు నోటీసు బోర్డులో ఉంచిన విధంగా వార్డుల విభజన ప్రక్రియ చూస్తుంటే మేడిపండు చూడు మేలిమై ఉండు పొట్ట ఉప్పి చూడు పురుగులుండు అనే చందంగా ఉన్నాయి అన్నట్టుగా అనిపిస్తున్నాయని వార్తలు తెలిపారు. సరిహద్దులో ప్రక్రియ బాగున్నప్పటికీ అయితే వార్డులలో ఏ వార్డులో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, అనే సంఖ్య చూపించలేదని వారు తెలిపారు. గతంలో ఇదేవిధంగా ఇంటి నెంబర్లు ఆధారంగా విభజన చేస్తే ఒక వార్డు ఓటరు వేరే వార్డులలో ఓటు వేసే వారు,అలాగే ఒకే కుటుంబంలో భార్య ఒక పోలింగ్ బూతు నందు భర్త వేరే పోలింగ్ బూతు నందు ఓటర్లుగా ఉన్నారని వారు గుర్తు చేశారు. ఒక పోలింగ్ బూత్ లో ఆ బూతు పరిధిలో వారితోపాటు సుదూర ప్రాంతాల వారిని కూడా ఒక పోలింగ్ బూత్ గా ఉన్న వార్డులు అనేకం ఉన్నాయని వారు తెలిపారు. ప్రస్తుతం సంబంధిత అధికారులు కేవలం మ్యాపింగ్ పద్ధతిలో విభజన చేసినట్లుగా ఉన్నారు అలా కాకుండా వార్డు పరిధిలో సమగ్రమైన విచారణ జరిపి ఒక వార్డు పరిధిలో దాని చుట్టూ ఉన్న ఓటర్లను ఒకే వార్డులో ఉండే విధంగా ఫీల్డ్ ఎంక్వైరీ చేయాలని వారు తెలిపారు. లేనిపక్షంలో భవిష్యత్తులో జరిగే మున్సిపల్ ఎన్నికలలో కూడా గత మాదిరి గానే జిగ్జాగ్ పద్ధతిలో ఓటర్ లిస్టులో ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు అదేవిధంగా సవరణలు అభ్యంతరాల కొరకు మున్సిపల్ అధికారులు కేవలం ఈనెల 24వ తేదీ వరకు మాత్రమే గడువు పెట్టడం సరైనది కాదని దీనిని మరింత పొడిగించాలని వారు కోరారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీల సమావేశాన్ని కూడా వెంటనే ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని వారు కోరారు.

# తూకంలో మోసం చేస్తే చర్యలు తప్పవు

- ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి
- ప్రతి కేంద్రాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
- మిల్లుల వద్ద జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**జనగామ, 19 మే**



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లై, రవాణా, గ్రామీణాభివృద్ధి, సహకార శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు.దీమంగళవారం జనగామ మండలం పెద్ద పహాడ్‌లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం లోడింగ్ పనులు, ట్యాబ్ ఎంట్రీ వివరాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ధాన్యం కొనుగోళ్లు జరగాలని స్పష్టం చేశారు. నలభై ఒక కిలోల కంటే ఒక్క గింజ కూడా అదనంగా తూకం వేయకూడదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ధాన్యం తూకం, కాంటా ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా సరిపడా హమాలీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి అవసరమైనన్ని ట్రక్కులు సిద్ధంగా ఉంచామని, ధాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే లోడింగ్ చేపట్టాలని సూచించారు. రైతులు వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను కూడా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రవాణా, చెల్లింపు ప్రక్రియలు కూడా వేగంగా సాగాలని అన్నారు. మిల్లర్లకు కూడా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. మిల్లుల వద్ద సరిపడా గోదాంలు ఏర్పాటు చేసుకుని ట్రక్కులు చేరిన వెంటనే అన్‌లోడింగ్ పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా మిల్లులకు ధాన్యం వేగంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# రైతన్నకు మోదీ సర్కార్ మేలు




ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధంతో నెలకొన్న చమురు, నౌకాయాన సంక్షోభాలతో అనేక వర్ధమాన దేశాలు అల్లకల్లోలమవుతున్నాయి. మరే దేశం కంటే భారత్ అత్యధికంగా నష్టపోతోంది. అయితే...ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధంతో నెలకొన్న చమురు, నౌకాయాన సంక్షోభాలతో అనేక వర్ధమాన దేశాలు అల్లకల్లోలమవుతున్నాయి. మరే దేశం కంటే భారత్ అత్యధికంగా నష్టపోతోంది. అయితే ఈ యుద్ధం అనంతర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత్ ఇప్పటినుంచే సమాయత్తమవుతోంది. దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టి సారించడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అసాధారణ దార్శనికతను చూపుతోంది.పశ్చిమాసియాలో యుద్ధం మూలంగా భారత్ నుంచి బ్రెజిల్ వరకు, నైజీరియా నుంచి ఆస్ట్రేలియా దాకా అనేక దేశాలలో వ్యవసాయ సంక్షోభం ఉత్పన్నమవుతోంది. ఇరాన్ యుద్ధం ఇదే విధంగా కొనసాగితే ప్రపంచవ్యాప్తంగా పంట మార్పిడి సాగు అనివార్యమవగలదని ప్రపంచ ఆహార సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఆహార ధరలు పెరిగి ద్రవ్యోల్బణం హెచ్చుతోందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గడ్డు కాలంలో భారత్ పరిస్థితి పలు ఇతర దేశాలతో పోల్చిచూస్తే మెరుగ్గా ఉన్నదనడంలో సందేహం లేదు. ఇరాన్ యుద్ధ తక్షణ సవాళ్లకు దీటుగా ప్రతిస్పందించడమే కాకుండా భవిష్యత్తులో వాటిల్లే సరఫరా సంక్షోభాల ప్రభావం కనిష్ఠస్థాయిలో ఉండేలా చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఆహార ధాన్యాల అధిక దిగుబడులకు అవసరమైన యూరియా, డీఏపీ తదితర ఎరువులు, రసాయనాలు చమురు అనుబంధ ఉత్పత్తులు. ఈ కారణంగానే సమస్త వర్ధమాన దేశాలు గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ యూరియా అవసరాలలో దాదాపు సగభాగాన్ని సౌదీ అరేబియా, ఖతర్, ఇరాన్‌లే తీర్చుతున్నాయి. ఈ మూడు దేశాలతో పాటు ఒమాన్ కూడ భారత రైతాంగ యూరియా అవసరాలను పూర్తిగా తీర్చుతోంది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ ఏటా లక్ష టన్నుల యూరియాను దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో ఉత్పత్తి, రవాణాకు అంతరాయం ఏర్పడడంతో ఎరువుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తత్ఫలితంగా పలు దేశాలలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడుతోంది. యూరియాను దిగుమతి చేసుకోవడంతో పాటు దేశీయంగా ఉత్పత్తి చేసుకుంటున్న దేశాలలో భారత్ అగ్రగామిగా ఉన్నది. ఆత్మనిర్భరతకు తార్కాణాలుగా సగర్వంగా చెప్పుకునే వాటిలో భారతీయ ఎరువుల కార్మాగారాలు ప్రధానమైనవి. మోదీ ప్రభుత్వం ఈ కర్మాగారాలకు ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి అధునికీకరించింది. ఈ ఎరువుల కర్మాగారాలు అన్నీ ఖతర్ నుంచి దిగుమతి చేసుకునే సహజ వాయువుతో పనిచేస్తాయి. ఇరాన్ యుద్ధం వల్ల ఖతర్ నుంచి సహజవాయువు సరఫరా నిలిచిపోవడంతో భారతీయ ఎరువుల రంగానికి తీవ్ర విఘాతమేర్పడింది. సౌదీ అరేబియా, ఇరాన్ నుంచి కూడా ఎరువుల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశంలో ఎరువుల కొరతను నివారించేందుకు మోదీ సర్కార్ సంకల్పించింది. ఈ సంకల్ప సాధనకై అల్జీరియా మొదలు ఇండోనేషియా దాకా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రతి ఎరువుల ఉత్పాదక దేశం నుండి ఎరువులు, వాటి ముడి సరుకును కొనుగోలు చేస్తోంది. భారతీయ రాయబారులు రేయింబవళ్ళు ప్రత్యామ్నాయ కొనుగోళ్ళకు ప్రయత్నిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి దిగ్బంధంతో ఎరువులు లభించే అవకాశాలు సన్నగిల్లడంతో మరే దేశమూ చేయని విధంగా రెండింతలు ఎక్కువ ధరతో ఎరువులు కొనుగోలు చేసి ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందు భారత రైతాంగాన్ని మోదీ ప్రభుత్వం ఆదుకున్నది. ఎరువుల రంగానికి తీవ్ర విఘాతమేర్పడింది. సౌదీ అరేబియా, ఇరాన్ నుంచి కూడా ఎరువుల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దేశంలో ఎరువుల కొరతను నివారించేందుకు మోదీ సర్కార్ సంకల్పించింది. ఈ సంకల్ప సాధనకై అల్జీరియా మొదలు ఇండోనేషియా దాకా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రతి ఎరువుల ఉత్పాదక దేశం నుండి ఎరువులు, వాటి ముడి సరుకును కొనుగోలు చేస్తోంది. భారతీయ రాయబారులు రేయింబవళ్ళు ప్రత్యామ్నాయ కొనుగోళ్ళకు ప్రయత్నిస్తున్నారు. హోర్ముజ్ జలసంధి దిగ్బంధంతో ఎరువులు లభించే అవకాశాలు సన్నగిల్లడంతో మరే దేశమూ చేయని విధంగా భారత్ చెల్లించిన అధిక ధరలకు పలు దేశాలు దిగ్భ్రాంతి చెందాయనడం సత్యదూరం కాదు. భారత ప్రభుత్వరంగ సంస్థలయిన క్రిబ్కో, ఇఫ్కోలు ఒమాన్‌లో ఆ దేశ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో ఎరువుల ఉత్పత్తి కర్మాగారాన్ని నడుపుతున్నాయి. ఒమాన్‌లో ఉత్పత్తి అయ్యే ఎరువులను భారత్‌లోని సహకార వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా విక్రయిస్తారు. ఒమాన్‌లో ఎరువుల కర్మాగారాన్ని 250 బిలియన్ డాలర్ల వ్యయంతో విస్తరించేందుకు భారత్ సంకల్పించింది. కల్లోల హోర్ముజ్ జలసంధితో సంబంధం లేకుండా నేరుగా గుజరాత్ తీరానికి ఎరువులు చేరుకుంటాయి. 45 కిలోల యూరియా బస్తా ధర అంతర్జాతీయ విపణిలో రూ.4,500 కాగా కేంద్ర ప్రభుత్వం భారీ రాయితీతో రూ.270 కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ భారత రైతాంగాన్ని ఆదుకుంటోంది. ఈ నిర్మాణాత్మక సహాయక చర్యల గురించి సామాన్య ప్రజానీకానికి సవివరంగా తెలియజేయడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. మస్జీదు మందిర్ గురించి ఉత్సాహంగా మాట్లాడే అధికార పక్షంవారు వ్యయప్రయాసలతో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచుతోన్న నిజమైన ఆత్మనిర్భర చర్యల గూర్చి మాట్లాడడానికి ఆనాసక్తి చూపడం విచిత్రంగా ఉన్నది. సకల వేళల్లోను జాతి ప్రయోజనాలు కాపాడుకునే దిశగా మోదీ సర్కార్ వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది.

# జగన్ దళితులకు మేనమామ కాదు,దళితులను ఊచ కోత కోసిన కంసమమా




టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ వెల్లడి




**ఆదోని (పల్లె వెలుగు ) :**

2019 ఎన్నికల్లో ఎన్నికలకు ముందు ఎన్నో బూటకపు వాగ్దానాలను చేసిన జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత రాష్ట్రంలో వారు కొనసాగించినటు వంటి అరాచక పాలనను రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతో పాటు ఏ వర్గాల ప్రజలు కూడా ఇంకా వారి దురాగతాలను మర్చిపోలేదని కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలియజేశారు ఈరోజు వారు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కర్నూల్ నందు కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజ్, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆగిపోగు ప్రభాకర్ రాష్ట్ర కార్యదర్శి ధరూర్ జేమ్స్ గార్లతోపాటు పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడటం జరిగింది వారితోపాటు ఆయన పేర్కొన్న వారు కూడా మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి 2019 24 మధ్యకాలంలో పాలన కొనసాగించిన సమయంలో ఎంతోమంది దళిత సామాజిక వర్గాల వారిని పట్టణ పెట్టుకున్నారని ముఖ్యంగా మాస్కులు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నానా చిత్రహింసలకు గురిచేసి పిచ్చివాడిలా తయారు చేసి రోడ్డుపై గుడ్డలు లేకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి మానసిక ఆవేదనకు గురి చేసినందున వారు అసువులు బాసే పరిస్థితిని కల్పించాలని అలాగే వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్గా పనిచేస్తున్నటువంటి దళితసుబ్రహ్మణ్యం ను అత్యంత కిరాతకంగ హత్య గావించి అతని శవాన్ని ఇంటికి డెలివరీ చేసిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదని, తెలిపారు. దళితులను బీసీలను మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకున్న జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత వారిని నానారకాలుగా ఇబ్బందుల పాలు చేశారని, గుర్తు చేశారు వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు జగన్మోహన్ రెడ్డికి 2024 ఎన్నికల్లో చావు దెబ్బ కొట్టారు కనీసం ప్రతిపక్ష స్థానం కూడా లేకుండా చేసి 11 సీట్లకే పరిమితం చేశారని తెలియజేశారు. అంతేకాక గతంలో జగన్మోహన్ రెడ్డి ఎస్సీలకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులు 27 వేల కోట్లు ఎస్టీలకు సంబంధించిన 5000 కోట్లు మొత్తం 33 వేల కోట్ల రూపాయలు వారిమళ్లించి తన సొంత పథకాలకు ఉపయోగించి ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి తీరని ద్రోహం చేశాడని ఇవన్నీ గుర్తుంచుకున్న దళిత ఎస్సి సామాజిక వర్గం వారు ఎస్టి బీసీ వర్గాలవారు ఈరోజు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతగానో శ్రమించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు జగన్ హయాంలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి అని గతంలో సాక్షాత్తు రాజ్యసభలోనే వెల్లడించారు. గతంలో టిడిపి హయాంలో 8211 మాత్రమే దాడులు జరిగితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో 56981 మంది దళితులపై దాడులు జరిగాయని దాదాపు 200 మందికి పైగా దళితులను అత్యంత కిరాతకంగా హత్యలు చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతము జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై తిరిగి మరల అదేవిధంగా మభ్యపెట్టే ధోరణితో వ్యవహరించి వారిని ప్రసన్నం చేసుకునేందుకు పెట్రోల్ చేస్తున్నారని అయితే వారి వల్ల నష్టపోయినటువంటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు మెలకువగా వ్యవహరించి అనునిత్యం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమం పరమావధిగా పనిచేయుచున్న నారా చంద్రబాబు నాయుడు వెన్నంటి ఉండి మీ సంపూర్ణ సహకారం అందించి దుర్మార్గపు ఆలోచనలతో ముందుకు వస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డికి 2024లో ఎలాగైతే 11 స్థానాలతో పరిమితం చేశారు ఈసారి సింగల్ డిజిట్ కే పరిమితం చేసి ఈ రాష్ట్రంలో మరల అడుగుపెట్టకుండా చేయవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒకపక్క తెలుగుదేశం పార్టీ పుట్టిందే బడుగుల కోసం వారి అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగించిన కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తర్వాత నారా చంద్రబాబు నాయుడు వారి అడుగుజాడల్లో ముందుకు పయనిస్తూ దళితుల శ్రేయస్ కోసం ఎంతో కృషి చేస్తున్నారని దళిత సామాజిక వర్గమునకు చెందిన గంటి మోహనచంద్ర బాలయోగి అత్యంత ప్రాధాన్యత కలిగిన భారత పార్లమెంట్ స్పీకర్గా, అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతిగా కావలి ప్రతిభా భారతి నియమించడం జరిగిందని ప్రస్తుతము పార్లమెంట్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా బాలయోగి గారి తనయుడు ను నియమించడం జరిగిందని తెలియజేశారు అంతేకాక ఈ రాష్ట్రంలో బీసీ అధిక వర్గాల వారి కోసం మైనార్టీ వర్గాల వారి కోసం ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలియజేశారు ఈరోజు దళితులకు మైనార్టీలకు బీసీలకు గౌరవం దక్కిందంటే అది కేవలం తెలుగుదేశం వల్లనేనని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ వైసీ మైనార్టీ వర్గాల పార్లమెంట్ సభ్యులకు శాసనసభ్యులకు ఏమాత్రం గౌరవం ఇవ్వలేదని వారిని బయటనే కూర్చునేలా చిన్నచూపు చూసే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు అందువల్లనే జగన్ పార్టీలోకర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్ శాసన సభ్యురాలుగా ఉన్న ఉండవల్లి శ్రీదేవి లాంటివారు తమ పదవులకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగింది అని తెలిపారు జగన్మోహన్ రెడ్డిని ఏ ఒక్క వర్గం కూడా దరిచేరనీయదని అందువల్లనే వారు తిరిగి కొత్త కొత్త ప్రయోగాలు చేసి కుట్రలు చేస్తూ కులాల మధ్య తల మధ్య చిచ్చుపెట్టి ఆ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతున్నారని, వారి కుటిల రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని సార్వత్రిక ఎన్నికల్లో గాని కూటమి పార్టీలకు మద్దతుగా నిలిచి జగన్ పార్టీని సాగనంపాలని నేర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణ, వెంకట్ రాముడు, వెంకన్న పి రవికుమార్ సత్రం రామకృష్ణుడు అఖిల్ నర్సింలు దశరథ నాయుడు మొదలగు పాల్గొన్నారు. (గుడిసె అది కృష్ణమ్మ) తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షురాలు కర్నూల్.

# వారంలోగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**దిగుమతులు వేగవంతం చేయడానికి మరిన్ని అన్‌లోడింగ్ పాయింట్ల గుర్తింపులి**

**రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటనలి**

**ఆత్మకూరు (ఎస్) మే 19**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మద్దిరాల మండల కేంద్రం , గుమ్మడివల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు, వెంపటి గ్రామం, రావులపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. నాగారం మండలం ఈటూరి గ్రామంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి అధికారులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ (ఎస్) తహసిల్దార్ హామీసింగ్, నూతనకల్ తహసిల్దార్ శ్రీనివాసరావు, మద్దిరాల తహసీల్దార్ తబిత, వ్యవసాయ శాఖ ఎ ఓ రుహి, తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్, ఏ డి ఏ రమేష్ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## పేదల జోలికి వస్తే సహించేది లేదు

### -వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట రూరల్ మే 19**

సూర్యాపేటలో పేదల భూములు, ఇళ్ల నిర్మాణాల విషయంలో జరుగుతున్న అన్యాయాలను సహించబోమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ హెచ్చరించారు. మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నల్లు ఉమా జ్యోతి రెడ్డి, నల్లు చిత్రరంజన్ రెడ్డి పై కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదన్నారు. జగదీష్ రెడ్డి ప్రోత్సాహంతో అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. చట్టబద్ధంగా అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు చేపడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలను కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న ఇనుప సామగ్రి, రాడ్లు వంచే యంత్రాలను మున్సిపల్ సిబ్బంది బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించారు. లక్షల రూపాయల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకోవడం అన్యాయమన్నారు. సూర్యాపేట రూరల్ పోలీసులు సివిల్‌కు సంబంధించిన వ్యవహారాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దు. ఇదే విధంగా వ్యవహరిస్తే తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని హెచ్చరించారు. చట్టపరమైన అంశాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. పోలీసులు, మున్సిపల్ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, పేద ప్రజలు కష్టపడి నిర్మించుకుంటున్న ఇళ్లపై పరోక్షంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే అన్ని పత్రాలతో ప్రజల ముందుకు వస్తామని స్పష్టం చేశారు. భూవివాదంలో సంబంధం ఉన్న వారందరిపై సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వట్టే జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్, టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు బొల్లే సైదులు, కుంభం వెంకన్న యాదవ్, మధు, చాప్లా, రాగం లింగయ్య, చింత సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రపంచానికి భారత్ ఇటలీ బాట

